12

# యేసు అధికారము: నియంత్రించు మరియు స్వేచ్ఛనిచ్చు అను రెంటిని చేయుచున్నది

ఆచరణలో యేసు యొక్క అధికారము ఎట్లు పనిచేయును? మనము రెండు ఉదాహరణలను చూచుదము.

మొదటిగా, ఒక వైద్యుడు మందులు సూచించినప్పుడు ఏమి సంభవించునో, అనుదానిని గూర్చి ఆలోచించుము. ఒక రోగికి అంటు వ్యాధి (infection) వచ్చినట్లయితే, వైద్యుడు యాంటిబయోటిక్ (antibiotic) యిచ్చును, పెన్సిలిన్ (penicillin) యివ్వ వచ్చును. రోగి మందుల చీటిని మందుల షాపులో చూపించినప్పుడు, అతడు పెన్సిలిన్ మందును తప్ప మరియేదియు యివ్వడని భావించును. వైద్యుడు రోగికి యివ్వకూడని మందులనన్నింటిని పేర్కొనవలసిన అవసరత లేదు. అంతకంటె, యివ్వవలసిన మందును ఆయన ఖచ్చితముగా చెప్పినప్పుడు, మిగతావన్నియు వాటంతట అవే మినహాయించబడును. మందుల షాపులో మందులు అమ్ము వ్యక్తి వైద్యుడు యేమి వ్రాసెనో వాటికి మాత్రమే యిచ్చు అవకాశమునకు పరిమితి చేయబడియున్నాడు.

యిది మందులు అమ్ము వ్యక్తి మందుల చీటి పట్ల ఎటువంటి స్వతంత్రతను కలిగిలేదని చెప్పుటకు కాదు. మందులు అమ్మువాడు ఏ కంపెనీకి చెందిన పెన్సిలిన్ మందును రోగికి యివ్వవలెనో అనుదానికి సంబంధించి కొన్ని అవకాశములను కలిగియున్నాడు. అయితే అది తప్పకుండా పెన్సిలిన్ మందై యుండవలెను. అతనికి యాంటిహిస్టామిన్, డెకాన్‌జిస్‌టెంట్, లేదా వైద్యునిచే సూచించబడిన యాంటి బయోటిక్‌తో పాటుగా ఎటువంటి మందును యిచ్చు అధికారమును కలిగిలేడు.

రెండవ ఉదాహరణను పరిశీలించుము. నేను నా కారును మెకానిక్ దగ్గరకు తీసుకొని వెళ్ళి కరెంటు ప్లగ్ శుభ్రము చేయుమని (tune-up) చెప్పాననుకోండి. నేను నా వాహనము కొరకు వచ్చినప్పుడు, నా యొక్క బిల్లులో కారు గేరు బాక్సు బాగుచేయుటకైన ఖర్చు కూడావున్నది. నేను గేరు బాక్సు రిపేరు ఖర్చును చెల్లించవలెనా? లేదా. ఎందుకు కాదు? ఎందుచేతననగా కరెంటుప్లగ్ శుభ్రము చేయుటలో గేరు బాక్సు రిపేరు ఖర్చు కలిసి ఉండదు. బిల్లును గూర్చి మెకానిక్ వాదించుటకు నిర్ణయించుకుంటే యేమి జరుగును? అతనికి గేరుబాక్సు రిపేరు చేయడానికి ఎంతో కొంత ఖర్చు అయిందికదా. అతడు తను చేసిన పనిని సమర్థించుకోడానికి నేను అతనికి గేరుబాక్సు రిపేరు ఖర్చును యిచ్చేలా చేయుటకు అతడు నేను గేరు బాక్సును ముట్ట వద్దని చెప్పలేదని అనవచ్చును. ఇది పరస్థితులను మార్చుతుందా? కానే కాదు. నేను పూర్తిగా ప్లగ్ శుభ్రము చేయుమని అతనికి చెప్పినప్పుడు, నేను చెప్పిన మాట అతడు చేయవలసిన దాని పరిమితిని చెప్పుచున్నది. నా కారు గేరు బాక్సుపై లేదా ఎటువంటి

యితర భాగముపై ప్రత్యేకమైన అనుమతి లేకుండ, అతనికి పనిచేయు హక్కు లేదు.

కరెంటు ప్లగ్‌ను మార్చినటువంటి బిల్లును నేను ప్రశ్నించిన యేమి జరుగును? నేను నా మెకానిక్‌తో ఈలాగు చెప్పవచ్చునా, “ప్లగ్‌ల ఖరీదు ఎంత? నేను ఎప్పుడును ప్లగ్‌లను మార్చుమని చెప్పలేదు.” అప్పుడు మెకానిక్, నాకు కార్ల సంగతి తెలియదా లేక నేను అతనిని మోసగించుచున్నానా అని ఆశ్చర్యపోవును. ఎందుకు? ఎందుచేతననగా కరెంటునకు సంబంధించిన రిపేరు చేయుటలో ప్లగ్ మార్చుట ఒక భాగము. అర్హతగల మెకానిక్‌నకు అతడు ఆ పనిని చేర్చవలెనని నేను ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. నేను కరెంటుకు సంబంధించినది బాగుచేయుమని అతనికి చెప్పినప్పుడు, అతడు అవసరమని భావిస్తే, నా కరెంటు ప్లగ్‌లను మార్చు స్వతంత్రను నేను అతనికి యిచ్చుచున్నాను.

ఈ రెండు ఉదాహరణలలోని కొన్ని సారూప్యతలు మరియు కొన్ని వ్యత్యాసములు గమనింపుము. ఈ రెండు సందర్భములలో నియంత్రణాధికారము ఉన్నది. మందులు అమ్మువాడు మందుల చీటి యాంటిబయోటిక్‌ను తెలియజేయగా వేరొక మందును లేదా రక్త పోటుకు చెందిన మందును యియ్యలేదు. మెకానిక్ కరెంటుకు సంబంధించినది రిపేరు చేయుమని చెప్పితే గేరుబాక్సును దానికి చేర్చలేదు. అయితే, ప్రతి సందర్భములోను, కొంత స్వేచ్ఛ కలిగే హక్కు ఉంది. డాక్టరు ఏ కంపెనీకి చెందిన మందు వాడవలెనో ప్రత్యేకించి చెప్పనప్పుడు, మందులు అమ్మువాడు పెన్సిలిన్ మందు ఏ కంపెనీకి చెందినదైనను యిచ్చు అధికారము కలిగియుండును. అదే రీతిగా, కరెంటుకు సంబంధించినది రిపేరు చేయుమని చెప్పినప్పుడు ప్రత్యేకించి కరెంటు ప్లగ్‌లను పట్టించుకొనుమని చెప్పకుండనే మెకానిక్‌నకు స్వేచ్ఛనిచ్చుచున్నది. సాధారణముగా చెప్పినమాట ప్రత్యేకముగా చేయు పనిని తెలియజేయు చున్నది.

ఈ దైనందిన ఉదాహరణలు మన జీవితములతో ప్రభువు యొక్క అధికారము పనిచేయుటకు సమాంతరమై యున్నవి. కొన్ని సందర్భములలో, ప్రభువు యొక్క అధికారము ఒక ఖచ్చితమైన కంపెనీకి చెందిన పెన్సిలిన్‌ను సూచించినట్టుగా ఉండును. దేవుడు అన్ని కాలములలో ఖచ్చితముగానున్నాడు, ఎంచుకొనుటను విడిచిపెట్టలేదు. మందులు అమ్మువాడు ఏ విధముగానైతే యివ్వకూడని ప్రతి మందు పేరును, వైద్యుడు వ్రాయడని ఆశిస్తాడో అట్లే దేవుడు మనము చేయకూడని ప్రతి దానిని తెలియజేయునని మనము ఆశించరాదు. మనము యేమి చేయవలెనో. దానిని నియంత్రించుటచే చేయకూడనివాటిని తొలగించాడు.

కొన్ని ఆజ్ఞలు కరెంటుకు సంబంధించిన దానిని బాగుచేయుమని చెప్పినట్టుగా, ప్రత్యేకించి చెప్పని పనులను చేయుటకు అధికారమును కలిగియుండును. అటువంటి సందర్భములలో, బైబిలునందు ప్రత్యేకించి ప్రస్తావించబడని కొన్నింటిని చేయు అధికారమును మనము కలిగియుంటిమి.[1] అంతర్గతముగానున్న వాటిని చేయు అధికారమును మనము అనుసరించినప్పుడు, కొలొస్సయులకు 3:17 యొక్క బోధను సమ్మతించుచున్నాము: “మరియు మాటచేత గాని, క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రి యైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి.”

దేవుని ఆజ్ఞలకు సంబంధించి యిట్లు ఆజ్ఞలు జారీ చేయుటలోని బైబిలు ఉదాహరణ లు కొన్ని మనము పరిశీలించుదము. ప్రభువు అధికారములో నియంత్రించు మరియు స్వేచ్ఛనిచ్చు సంగతులను మనము గమనించుదము.

## బైబిలు మౌనముగా నున్నవాటినుండి నియమమును తీయు బైబిలు ఉదాహరణ

హెబ్రీయులకు 7:11-14 యేసును గూర్చి యాజకుడుగా మాట్లాడుచున్నది, ఆయన మనతో మన బలహీనతలయందు సహానుభవము కలవాడని మరియు దేవునికి మరియు మనకు మధ్య పరిపూర్ణమైన మధ్యవర్తియై యున్నాడని తెలియజేయుచున్నది (హెబ్రీయులకు 4:14-16; 5:1-3 చూడు). హెబ్రీ గ్రంథకర్త యేసును, ఆదికాండము 14:18-20బి నందు అబ్రహామును దీవించిన రాజైన, మెల్కీసెదెకుతో పోల్చెను. మరియు మోషే కంటె యేసు ఉన్నతమైన వాడని చూపించెను. యేసు దేవుని దగ్గరకు చేరుకొనుటకు మార్గమును అనుగ్రహించెను. అది మోషే ధర్మశాస్త్రము కంటే ఉన్నతమైనదని ఋజువు చేయుటకు గ్రంథకర్త ఈ వ్యత్యాసమును చూపించెను.

మోషే ధర్మశాస్త్రము క్రింద యాజకులు లేవీ గోత్రమునుండి మరియు అహరోను కుటుంబమునుండి వస్తారు - ఆ కుటుంబములో ఒక నిందచే అనర్హుడైన వ్యక్తిని మినహాయించి, అహరోను కుటుంబమునుండి ఎవరో ఒకరు యాజకులు అవుతారు (లేవీయకాండము 21:1-22:9 చూడు; ప్రత్యేకముగా గమనించు 21:16-24), అహరోను కుటుంబములోని కొందరు సభ్యులను గూర్చి సేవచేయుటకు దేవుడు అత్యంత వివరణాత్మకముగా చెప్పనవసరము లేదు. అహరోను కుటుంబ సభ్యులనుండి యాజకులుగా ఉండవలెనను ఆజ్ఞ యాజక ఎంపిక ప్రక్రియలో కొంత స్వేచ్ఛను యిచ్చెను.

అయితే, అహరోను కుటుంబమునకు వెలుపలనున్న వారెవరికి యాజకులుగా సేవ చేయుటకు అనుమతించబడలేదు. పాత నిబంధన యితర గోత్రీకులెవరును యాజకులుగా సేవ చేయకూడదని ప్రత్యేకించి నిషేధించెనా? లేదు, యాజకులు లేవీ గోత్రమునుండి రావలెనని దేవుడు ప్రత్యేకించి చెప్పినప్పుడు, ఆయన తనంతట తానుగానే యితర గోత్రములనన్నింటిని మినహాయించెను. అందుచేత ఆయన ప్రత్యేకించి వివరముగా ప్రతి యితర గోత్రము యొక్క సభ్యులను నిషేధించనవసరము లేదు. యాజకత్వము లేవీ గోత్రము మరియు అహరోను కుటుంబమునకు మాత్రమే పరిమితము చేయబడెను. యితరులెవ్వరికిని యాజకులుగా సేవలందించుటకు అధికారమును యివ్వలేదు. గ్రంథకర్త దేవుని వాక్యము నిరోధించు అధికారమును గూర్చి మాట్లాడుచున్నాడు: “మన ప్రభువు యూదా సంతానమందు జన్మించెననుట స్పష్టమే; ఆ గోత్రవిషయములో యాజకులను గూర్చి మోషే యేమియు చెప్పలేదు” (హెబ్రీయులకు 7:14).

## స్వేచ్ఛనిచ్చు ఆజ్ఞ యొక్క బైబిలు ఉదహరణ

సంఘముగా కూడుకొనుట యొక్క విషయమును గమనించుము. దేవుని ప్రజలు ఆదివారమునాడు కూడుకొని మరియు ప్రభువు యొక్క మరణ, సమాధి మరియు పునరుత్థానమును జ్ఞాపకము చేసుకొనవలెనని క్రొత్త నిబంధన బోధించుచున్నది.[2] హెబ్రీయులకు 10:25, విశ్వాసులు సంఘముగా కూడుట మానకూడదని బోధించుచున్నది. మొదటి కొరింథీయులకు 11:23-26, క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన సమూహములో సభ్యులైయుండునట్లు అనుమతించుటకు క్రీస్తు ఏమి చేసెనో దానిని సంఘములు

గుర్తుంచుకొనుటకు చేయవలసిన అతి ముఖ్యమైన భాగమును మనకు తెలియజేయుచున్నది. మొదటి కొరింథీయులకు 14:25, 26 ప్రభువు రాత్రి భోజనముతో పాటుగా ఈ సంఘము ఆరాధనలో చేయవలసిన యితర క్రియలను గూర్చి చూపించుచున్నది. అపొస్తలుల కార్యములు 20:7 మరియు 1 కొరింథీయులకు 16:2 ఈ రెండు వచనములు ఆది సంఘము ఈ అంశములు చేయుటకు కూడుకొన్నది ఆదివారము అని స్పష్టముగా తెలియజేయుచున్నవి. దీనినుండి, దేవుని కుమారుడు మృతులలోనుండి లేచిన రోజైన ఆదివారము నాడు ఆరాధించుటకు మరియు క్షేమాభివృద్ధి నొందుటకు ఆయన తన ప్రజలను కోరుకొనుచున్నాడని మనము అర్థము చేసుకొందుము. ఇది దేవుడు ప్రత్యేకముగా చెప్పిన సంగతైయున్నది.

ఆయన ప్రజలు ఎక్కడ కూడుకొనవలెను? ఏ సమయమందు వారు సంఘముగా కూడ వలెను? ఎంత సేపు వారి యొక్క ఆరాధన ఉండవలెను? ఈ ప్రశ్నలు క్రొత్త నిబంధనలో ఎన్నడును ప్రత్యేకించి తెలియజేయబడలేదు. ఈ సంగతులలో, దేవుడు నిర్ణయించుకొను స్వేచ్ఛను మనకు యిచ్చెను. మనము అట్లు చేయుటలో, మనము ఆయన అధికారము లేకుండ మనము ప్రవర్తించుట లేదు, కాని ఆయన అధికారముచే ఏదైతే వర్తించునో దాని యొక్క పరిధిలోనే ప్రవర్తించుచున్నాము. ఆదివారము నాడు సంఘముగా కూడుకొనుటకైన ఆజ్ఞ సంఘముగా కూడుకొను స్థలము మరియు సమయమును మనము నిర్ణయించుకొనవలెనని సూచించుచున్నది.

సంఘ కట్టడము (church building) మరియు దాని యొక్క అవసరతలకు సంబంధించిన ప్రశ్నలను గూర్చి మనము ఆలోచించునప్పుడు ఇదే నియమమును మనము ఉపయోగింతుము. క్రొత్త నిబంధనలో సంఘ కట్టడమును గూర్చి మనము ఎన్నడు చదువలేదని చెప్పుట సరియైనదైయున్నది. అయితే, దేవుడు మనలను సంఘముగా కూడుకొనుమని చెప్పినప్పుడు, అట్లు సంఘముగా కూడుకొనుటకు ఏదో ఒక స్థలము అవసరమైయున్నది. సంఘముగా కూడుకొనుటకు ఒకని యింటిలో, సొంత కట్టడములో లేదా అద్దె కట్టడములో కూడుకొనవలెనో సంఘము నిర్ణయించుట అనునది వారియొక్క యిష్టమునకు సంబంధించిన విషయమైయున్నది. ఏమైతే (సంఘముగా కూడుకొనుమని) దేవుడు చేయమని చెప్పెనో మరియు అట్లు చేయుటలో ప్రత్యేకించి ఒక స్థలమును ఆయన నిర్ణయించక పోవుటచే యివి ఎంపిక చేసుకొను అధికారమును మనకు యిచ్చెను.[3]

ఆ కట్టడము అందరు కలిసి బైబిలు తరగతి (group Bible study) కొరకు కూడా ఉపయోగించబడ వచ్చునా? మరల ఆది సంఘమునందలి విశ్వాసులు "అపొస్తలుల బోధయందు … ఎడతెగక యుండిరి" అని మనము యెరుగుదుము (అపొస్తలుల కార్యములు 2:42ఎ). విశ్వాసములో అభివృద్ధి చెందునట్లు క్రైస్తవులకు సహాయము చేయుటకు బోధించుట విశ్వాసుల యొక్క పనిలో భాగమైయున్నదని, అందుచేత సువార్త ప్రకటింపబడవలెనని మనము యెరుగుదుము (మత్తయి 28:19; కొలొస్సయులకు 1:28, 29; ఎఫెసీయులకు 4:11, 12; 2 తిమోతి 2:2 చూడు). బోధించుట జరుగవలెనని దేవుడు ఖచ్చితముగా కోరుచున్నాడు. అయితే ఎట్లు మరియు ఎప్పుడు జరుగవలెనో అను సంగతులను గూర్చి ప్రత్యేకించి ఎన్నడు పేర్కొనలేదు. ఆదివారము, సంఘము యింతకు క్రితమునుండి కూడుకొను సమయమే, అట్లు చేయుటకు అనుకూల సమయమైయున్నది. అయితే, బైబిలు తరగతి వారమునందలి ఏ రాత్రియైనను లేదా ఏ పగలైనను జరుపుకొనుట సరియైనదై

యున్నది (అపొస్తలుల కార్యములు 2:46 చూడు).

సంఘము ఆరాధించుటకు మరియు బోధించుటకు ఉపయోగించు కట్టడము ఎటువంటి రూపురేఖలను కలిగియుండవలెను? సంఘమంతయు కూడుకొనుటకు సరిపడు పెద్దగది సరిపోతుందా? యితర బైబిలు తరగతులకు సంబంధించి చిన్న గదుల సంగతేమైయున్నది? అట్టి చిన్న గదులలో బల్లలు మరియు కుర్చీలు, వ్రాత బల్ల లేదా యితర బోధనోపకరణములు ఉండ వచ్చునా? సభ్యులందరు బిల్డింగులో వుంటుండగా సంఘము అధికార పూర్వకమైన అనుమతిగల యితర అవసరతలు తీర్చుటకు నిర్ణయిస్తే ఏమి జరుగును? ఆది క్రైస్తవులచే ఆశ్వాసించబడినట్టుగా వారు అనేకమారులు సహవాస కూడిక కొరకు కూడుకొనవచ్చునా (అపొస్తలుల కార్యములు 2:42, 46 చూడు)? అట్లయినట్టయితే, వారి యొక్క సహవాస కూడికకు సౌలభ్యముగా యేర్పాట్లు ఉండునట్టు కట్టడమునందు వస్తువులను చేర్చవచ్చునా? ఉదాహరణకు వారి యొక్క సహవాస కూడికలో భాగమైయుండు భోజనమును సిద్ధము చేయుటకు మరియు భుజించుటకు స్థలమును వారు కేటాయించవచ్చునా? ప్రతి సందర్భములోను, తార్కికమైన సమాధానము "అవును"అయియున్నది. దేవుడు తన ప్రజలను చేయుమని చెప్పుటచే యివన్నియు అధికారపూర్వకముగా ఆమోదయోగ్యమై యున్నవి.

## నియత్రించు ఆజ్ఞ యొక్క బైబిలు ఉదాహరణ

యేసు యొక్క అధికారమునకు సంబంధించిన మరొక ఉదాహరణ బాప్తిస్మమియ్యుడి అని విశ్వాసులకిచ్చిన ఆజ్ఞలతో కూడివున్నది. ప్రస్తుత కాలపు నిఘంటువులో "బాప్తిస్మము" అను పదమును చూచిన, ముంచుట అని మాత్రమే కాకుండ నేడు వాడుకలో ఉన్న చిలకరింపు లేదా కుమ్మరింపును కూడ మీరు కనుగొందురు.[4] అయితే, బాప్తిస్మము యొక్క రీతులుగా దేవుడు కుమ్మరింపును లేదా చిలకరింపును అంగీకరించలేదు. ముంచుట, కేవలము ముంచుటను మాత్రమే ప్రభువు అధికారపూర్వకముగా ఆమోదించెను. క్రొత్త నిబంధనలోని ఏ లేఖన భాగము బాప్తిస్మము యొక్క యితర పద్ధతులను స్పష్టముగా నిషేధించకుండుటచేత, గ్రీకు పదమే ముంచుటకు మించిన యితర పద్ధతులన్నింటిని ఖండించుచున్నది.

"బాప్తిస్మము"నకు గ్రీకు పదము బాప్టిజో (*baptizo*); జోసఫ్ థేయర్ యొక్క లెక్సికన్ (Joseph Thayer's lexicon) ఈ పదమును ఈ విధముగా నిర్వహించెను. "ముంచుట, మునిగిపోజేయుట, ... ముంచుటచే లేదా మునగజేయుటచే శుభ్రపరచుట, నీళ్ళతో శుభ్రము చేయుట."[5] వాల్టర్ బ్యార్‌నర్స్ లెక్సికన్ యొక్క మూడవ ప్రచురణ (the third edition of Walter Bauer's lexicon) ఈలాగు గమనించెను. ఆదిమ గ్రీకు సాహిత్యమునందు, ఈ పదము యొక్క అర్థము, "వివిధ రీతులుగా నీటిక్రిందకు వెళ్ళుట లేదా పెట్టు."[6] ఈ పదమును గూర్చిన మిగతా ఋజువు ఒకటి బాప్తిస్మము పొందినప్పుడు ఏమి సంభవించెనో దానిని గూర్చిన వివరణ యిచ్చుచున్న లేఖన భాగములయందు కనుగొనబడును. ఎట్లు ఫిలిప్పు మరియు ఐతియొపీయుడైన నపుంసకుడు "యిద్దరు నీళ్లలోనికి దిగిరి" అని అపొస్తలుల కార్యములు 8:38 వివరించుచున్నది. రోమీయులకు 6:3, 4 మరియు కొలొస్సయులకు 2:11, 12నందు పౌలు బాప్తిస్మమును యేసు యొక్క మరణ, సమాధి, పునరుత్థానముతో పోల్చెను.

క్రొత్త నిబంధన గ్రంథ కర్తలకు అందుబాటులో ఉన్న యితర గ్రీకు పదములనుండి

“బాప్టిజోను” (*baptizo*) ఉపయోగించుటలోని మరింత అంతరార్థమును పండితులు సేకరించిరి. అది ఉద్దేశించినట్లయితే, విశాలమైన అర్థమునిచ్చు అనేక పదములు అనుమతించబడియుండెడివి. గ్రంథ కర్తలు చిలకరింపును గూర్చి లేదా కుమ్మరింపును గూర్చి మాట్లాడవలెనని అనుకొనినట్టయితే, వారు *proschusis* (హెబ్రీయులకు 11:28) లేదా *rhantizo* (హెబ్రీయులకు 9:13, 19, 21; 10:22; 12:24; 1 పేతురు 1:2). వంటి పదములను ఉపయోగించియుండెడివారు. ఒకనిపై లేదా ఒకదానిపై ద్రవమును చిలకరించుటకు లేదా కుమ్మరించుటకు ఈ రెండు పదములు సూచించుచున్నవి.[7] ఎవరైతే యేసుకు విధేయత చూపుదురో వారు “యేసు క్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుదురు” అను సత్యమును తెలుపుటకు యిటువంటి పదములలో ఒకటి యిక్కడ ఉపయోగించబడినది కూడ (1 పేతురు 1:2). అయితే, ఈ పదములు బాప్తిస్మమును తెలియజేయుటకు ఎన్నడు ఉపయోగించబడలేదు. ప్రతి సందర్భములోను, ఆ లేఖన భాగములు *బాప్టిజో* అను పదమును ఉపయోగించెను అనగా, “ముంచుట, ముంచి తీయుట లేదా మునుగునట్లు చేయుట” అని అర్థము.

తన నిబంధనను అంగీకరించువారు నీటిలోనికి ముంచబడవలెనని, పాత జీవితమునుండి క్రొత్త జీవితములోనికి వచ్చు ప్రక్రియగా దేవుడు ఉద్దేశించెనని తీర్మానించునట్టు ఈ ఋజువు నడిపించును. సువార్తకు విధేయత చూపుటకై ప్రజలు యేసు పునరుత్థానము యొక్క మాదిరిని వెంబడించుచున్నారు (రోమీయులకు 6:3-7). “ముంచుట” అని అర్థమిచ్చు పదమును ఉపయోగించుటచే, దేవుడు బాప్తిస్మము యొక్క పద్ధతిగా ముంచుటను అధికార పూర్వకముగా ఆజ్ఞాపించెను. ఆయన అవకాశముందు ఏ యితర పద్ధతులను వివరముగా నిషేధించవలసిన అవసరము లేదు. ఏమైతే ఆయన చెప్పెనో అది ఈ ఒక్క పద్ధతికి అవకాశముందునట్టు పరిమితము చేయుచున్నది లేదా తక్కిన యితర పద్ధతులను నిషేధించుచున్నది. బాప్తిస్మము లాగున మరి దేనినైనను ఆచరించుట దేవుడు అధికారపూర్వకముగా ఏమి చెప్పెనో దానికి మించి వెళ్ళుటై యున్నది.

ఆరాధనలో వాద్యములను ఉపయోగించుటను గూర్చిన ప్రశ్నకు అధికార పూర్వకముగా అనుమతినిచ్చు నియమమును (authority principle) మనము వర్తింపజేయుదము. మొదటి శతాబ్దపు ప్రపంచములో యితర సంగీతములను గూర్చి బాగుగా యెరిగినప్పటికి ఆరాధనలో గాత్ర సంగీతమును (a cappella singing) గూర్చి మాత్రమే క్రొత్త నిబంధన మాట్లాడుటను మనము చూతుము. క్రీస్తు సంఘమును ప్రారంభించిన తరువాత కొన్ని వందల సంవత్సరముల వరకు గాత్ర సంగీతము ఆచరించబడెను. యింకను చూచిన, సంఘము యొక్క ఆరాధనలోని సంగీతమును పాటలు పాడుటకు పరిమితముచేయుట దేవుని యొక్క ఉద్దేశమైయున్నదని మనము చూతుము. యిది యేదో కేవలము వ్యతిరేకార్థమైనది కాదు, కాని ఆయన ప్రజలు “ఆత్మతో మరియు సత్యముతో” ఆయనను ఆరాధించవలెనను దానితో ఎంతో సరిపోవునదిగానున్నది (యోహాను 4:24). పాడుటను గూర్చినది వాద్య సంగీతము వంటిది కాకుండ, మనము ఆరాధన చేయుటలో మరియు సేవించుటలో దేవుని మనము దగ్గరగా యెరుగునట్లు మనకు సహాయము చేయుచున్నది.

## ముగింపు

మనము చేయు *ప్రతిదీ* క్రీస్తు యొక్క అధికారమును బట్టి చేయవలెను. అందుచేతనే మనము సంఘమును ప్రభావితము చేయు ఎటువంటి నిర్ణయము చేయుటకు ముందు అధికారము యొక్క సంగతిని గూర్చి జాగ్రత్తగా పఠించవలసిన అవసరత మనకు ఉన్నది. "*మనము* యేమి చేయవలెను" అనునది ఎన్నడు ప్రశ్నకాదు గాని "చేయుటకు *దేవుడు* మనకు అధికారపూర్వకముగా అనుమతించినది ఏది?" అనునది ఎల్లప్పుడు ప్రశ్నయై యున్నది.

మనము బోధించు మరియు చేయు ప్రతిదానికి యేసు యొక్క అధికారము తప్పక వర్తింపజేయవలెను (కొలొస్సయులకు 3:17). ఆయన యొక్క అధికారము కొన్నిసార్లు నియత్రించుచున్నది. మరియు మరికొన్నిసార్లు స్వేచ్ఛనిచ్చుచున్నది. బైబిలు సంగతులకు సంబంధించి అధికారపూర్వకమైన ఆమోదమును తెలుపు నియమములను వర్తింపచేయుట మన అనుదిన జీవిత పనులలో మనము సాధారణముగా ఉపయోగించు హేతుబద్ధతకు ఎటువంటి వ్యత్యాసము లేదు. మనము ఎల్లప్పుడు ఒక క్రియ దేవునిచే అనుమతించబడినదా లేదా నియంత్రించబడినదా అని అడుగవలెను, ఎందుచేతననగా ఆయన దానికి సంబంధించిన క్రియను పేర్కొనును మరియు పేర్కొనడు. దేవుడు తన వాక్యమునకు కలుపవద్దని మరియు తీసివేయవద్దని ఆజ్ఞాపించినప్పుడు ఆయన యొక్క ఉద్దేశము యిది అయివున్నది – పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన రెండింటిలోను ఆశించినదై యున్నది (ద్వితీయోపదేశకాండము 4:2; 12:32; యెహోషువ 1:7; 1 కొరింథీయులకు 4:6; ప్రకటన 22:18, 19).

---

సూచనలు

[1]కొన్ని సార్లు మంచి ఉద్దేశముగల ప్రజలు నేడు సంఘము లేఖనములలో ఎన్నడు ప్రస్తావించబడని లేని సంగతులను చేయుచున్నదని గమనించిరి. ఉదారహణకు, అనేక సంఘములు కీర్తన పుస్తకములను ఉపయోగింతురు, లేదా సంఘము చూచునట్లు పాటను తెరవేయుదురు. అనేకులు "చర్చి బిల్డింగ్‌లుగా" రూపొందించబడిన కట్టడములను కూడ కొందురు. ఆరాధనకు సహకారులైన ఇవేమియు క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడలేదు. యిటువంటి వాటిని ఆధారము చేసుకొని, ఎవరో ఒకరు క్రొత్త ఆలోచనలను సమర్థించుకొనుటకు ప్రారంభింతురు, ఈలాగు చెప్పుదురు, "మనము బైబిలునందు ప్రస్తావించబడని అనేక సంగతులను చేయుచున్నాము." ఏవి దేవుచే ఆమోదించబడెనో, లేక ఆమోదించబడలేదో మధ్య వ్యత్యాసము చేయుటను మనము నేర్చుకొనవలెను. ఏదైనను దేవుని వాక్యముచే చెప్పబడినట్టయితే, అప్పుడు సంఘము దానిని చేయుటకు అనుమతిని కలిగియున్నది. ఒక విషయమును గూర్చి దేవుడు హద్దులు నిర్ణయించినట్లయితే, మనము అంతవరకు మాత్రమే చేయు అధికారము కలిగియుంటిమి. మరియు అంతకు మించి చేయు అధికారము లేదు. ఒక ఆలోచన ఎంత మంచిదైయున్నట్టుగా అనిపించినప్పటికి, ఆయన చెప్పిన దానికంటె ఎక్కువ చేయుటకు మనము అనుమతించ బడలేదు. అధికారము (authority) (యేమి చేయవలెనో ఆజ్ఞ)నకు మరియు ఆచారము (precedent) (యేమి చేసిరో దానియొక్క ఉదాహరణ)నకు మధ్య వ్యత్యాసమును మనము గుర్తించవలెను. కొందరు ఈ రెండు ఒకటైయున్నట్టుగా పరిగణింతురు (ఉదాహరణకు, చూడు, F. LaGard Smith, *Radical Restoration: A Call for Pure and Simple Christianity* [Nashville: Cotswold Publishing, 2001], 67, 70, 111, 205, 213). క్రొత్త నిబంధన గ్రంథములో అనేక ప్రజలు చేసిన అనేక ఉదాహరణలు పేర్కొనబడెను – కొన్ని మంచివి మరియు కొన్ని చెడ్డవి (చెడ్డ ఉదాహరణ అపొస్తలుల కార్యములు 5వ అధ్యాయములో అననీయ సప్పీరాలు, 1 కొరింథీయులకు 1 అధ్యాయంలో కొరింథీలోని సంఘములో ఉన్న వర్గములు, మరియు 1 కొరింథీయులకు 6 అధ్యాయములో ఒక సహోదరునికి వ్యతిరేకముగా మరొక సహోదరుడు వేసిన వ్యాజ్యము (lawsuit). యింకను చూచిన, మనము కొన్ని మంచి ఉదాహరణలు గైకొనవలెనని కోరబడితిమి, యితర ఉదాహరణలు కాదు ఒక క్రియ యొక్క స్వభావము లేదా దానియొక్క పరిస్థితులను గూర్చి కొంతవిషయము లేదా బైబిలు గ్రంథకర్త పేర్కొన్న విధము కావచ్చు. అట్టి క్రియ ఆశించబడినదో లేదో మనకు తెలియజేయును.

అందుచేతనే మనము ఆదివారమున ఆరాధించుటకు మరియు క్షేమాభివృద్ధినొందుటకొరకు కూడుకొనుచున్నాము, అయితే వందనము చెప్పుకొనుటకు, పరిశుద్ధమైన ముద్దు పెట్టుకొనుటకు మాత్రముకాదు (2 కొరింథీయులకు 13:12). [2]ఆది క్రైస్తవులు యూదులనుండి వచ్చినవారైయున్నారు. విశ్రాంతి దినము, ఏడవ దినమున సమాజమందిరములలో కూడుకొను అలవాటు వారు క్రైస్తవులైన తొలి సంవత్సరములనుండి వారిలో ఉండెను. అట్లయినప్పుడు, ఏడవ దినమునుండి ఆదివారమును ప్రత్యేక దిన ఆచరణగా మార్చుకొనుచున్న క్రైస్తవులుగా వారిని కనుగొనుట ఆశ్చర్యమునకు గురిచేయును. కేవలము బలమైన నిశ్చయములు మాత్రమే అట్టి మార్పుకు నడిపించును. దేవుడు యేసును ఆదివారమున లేపెను. మరియు అట్లు లేపి "ప్రభువు మరియు క్రీస్తుగా" ఆయనకు అధికారమిచ్చెనని వారి యొక్క విశ్వాసములో అట్టి నిశ్చయత కనిపించును (అపొస్తలుల కార్యములు 2:36 చూడు; రోమీయులకు 1:4 కూడ చూడు). పునరుత్థానము ఏమైయున్నదనగా విశ్వాసమును మరియు క్రైస్తవునియొక్క జీవితమును ఋజువు చేయునదైయున్నది (1 కొరింథీయులకు 15:14–17 చూడు). పునరుత్థానమును గూర్చి ఆలోచించుట యేసు యొక్క బహుమానమైన రక్షణార్థమైన బలియాగముపై మన యొక్క ప్రతిస్పందనలో ముఖ్యమైన భాగముగా ఉన్నది. ప్రభు రాత్రి భోజనముపై పౌలు బోధలో ఉన్న పదజాలము దీనిని నొక్కి చెప్పుటను మనకు చూపించుచున్నది. 1 కొరింథీయులకు 11:23–26నందు, ప్రభువు అప్పగింపబడబోవు ముందు రాత్రిభోజనమును ప్రభువు ఏర్పాటు చేసెను. అప్పుడు పౌలు దానియొక్క ఉద్దేశములను ప్రస్తావించెను: (1) క్రీస్తు మనకు ఏమి చేసెనో దానిని గుర్తుతెచ్చుకొనుట (2) "*ఆయన వచ్చువరకు ఆయన యొక్క* మరణమును" ప్రచారము చేయుట (26 వచనం; నొక్కి చెప్పింది నాది). "ఆయన వచ్చువరకు" అను పదజాలము క్రీస్తు సమాధిలో ఉండి పోడని ప్రకటించుచున్నది. మన పక్షముగా ఆయన యొక్క పనిని గూర్చి మనము ఆలోచించినప్పుడు, ఆయన యిప్పుడు జీవించుచున్నాడని మరియు మరల రానైయున్నాడను సత్యమును కూడ మనము ప్రతిబింబింపజేయు చున్నాము. [3]సంఘములలో కొన్ని పరికరములు వాడవచ్చునా, లేదా అను ప్రశ్న యిక్కడ సరిపోవును. ఉదాహరణకు, కీర్తన పుస్తకములను గూర్చి వివరణ ్మకముగా (నేరుగా) క్రొత్త నిబంధన ఎన్నడు మాట్లాడలేదు, కాని ఆది సంఘము పాటలు పాడిరని మనము యెరుగుదుము. ఆజ్ఞాపించబడిన పాటలు పాడుట అను క్రియను కొనసాగించుటకు కీర్తన పుస్తకము వంటి ఉపకరణము మనకు సహాయము చేయును. సంఘమునకు ఖచ్చితముగా కీర్తన పుస్తకము ఉండవలెనా? లేదా? సభ్యులు తమ జ్ఞప్తిలోనుండి పాడగలరా? పాడగలవచ్చును. ఏ విధమైన యితర దృశ్య సహాయమును వారు ఉపయోగించ వచ్చునా – కాగితముపై ముద్రించబడిన పదములు లేదా తెరపై లేదా కంప్యూటర్‌పై వేయాలి? మరల సమాధానము "అవును" దేవుడు తన ప్రజలు పాడమని చెప్పినప్పుడు వాటినన్నిటిని దేవుడు ఆమోదించెను. [4]ఉదాహరణకు, "బాప్తిస్మమునకు" మొదటి నిర్వచనము, *Random House Webster's College Dictionary*, 2d ed. (1999) నందు, "క్రైస్తవ బాప్తిస్మము అను చర్చలో నీటిలో ముంచుట లేదా చిలకరించుట లేదా కుమ్మరించుట." [5]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977), 94. [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 164. [7]Ibid., 887, 903.